క్లుప్తంగా

నేడు కసుమూరులో మంత్రి కాకాణి పర్యటన

వెంకటాచలం : మండలంలోని కసుమూరు గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రామానికి చేరుకుని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారన్నారు.

ఆంజనేయస్వామికి విశేష పూజలు

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి మంగళవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం స్వామికి పల్లకిసేవ గావించారు.

కామాక్షితాయి సేవలో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : టీటీడీ ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్య దంపతులు మంగళవారం కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణపతి స్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నారులకు ప్రొటీన్ పౌడర్ పంపిణీ



పొదలకూరు : పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల పౌష్టికాహారం కోసం మంగళవారం కాకాణి యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజాద్ తన సొంత నిధులతో ప్రొటీన్ పౌడర్ డబ్బాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, కుమారి పాల్గొన్నారు.

లోకమాత.. పాహిమాం

• గ్రామాల్లో నవరాత్రి శోభ

ఇందుకూరుపేట : దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు పలు ఆలయాల్లో వైభవంగా జరుగుతున్నాయి. కాగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన గంగపట్నంలోని చాముండేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు మంగళవారం శ్రీలలితా దేవిగా భక్తులను కటాక్షించారు. తొలుత అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ అర్చకులు అనిల్‌స్వామి, రామకృష్ణస్వామి, కిశోర్‌స్వామి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఉభయకర్తలుగా స్థానికులు వేణుంబాక మహీధర్‌రెడ్డి, లావణ్య దంపతులు వ్యవహరించారు.

మైపాడులో..

మండలంలోని మైపాడులో ఉన్న అన్నపూర్ణాంబ సమేత ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి మంగళవారం కుంకుమార్చన, పల్లకిసేవ జరిగింది. ఆలయ అర్చకుడు బండారు ప్రభాకర్‌శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజలకు స్థానికులు మర్రి గిరిబాబు, సురేఖ దంపతులు ఉభయదాతలుగా ఉన్నారు.

➡ కొత్తూరులోని శ్రీలలితా మహేశ్వరి ఆశ్రమంలో పీఠాధిపతి రామయణం మహేష్‌స్వామి ఆధ్వర్యంలో సూక్త హోమాలు, నవావరణ పూజలు జరిగాయి.

➡ పల్లిపాడులో వెలసిన మీనాక్షి సమేత రామేశ్వర వేణుగోపాలస్వామి ఆలయంలో దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలుగా పోలంరెడ్డి కృష్ణారెడ్డి, అపర్ణమ్మ దంపతులు వ్యవహరించారు.

➡ ఇందుకూరుపేటలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమ్మవారికి పల్లకిసేవ వేడుకగా జరిగింది. అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో కోలాహలం నెలకొంది.

అన్నపూర్ణదేవిగా అమ్మవారు

మండలంలోని కొమరిక గ్రామంలో కొలువైన మొలకపోలేరమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఉభయదాతలుగా ఎం.సుబ్బకృష్ణ, సుప్రజా దంపతులు వ్యవహరించారు. అనంతరం చండీహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉభయకర్తలుగా మునగాల మల్లికార్జున, కృష్ణవేణి దంపతులు ఉన్నారు.

బాలాత్రిపుర సుందరిగా..

పొదలకూరు : పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా అమరా వెంకటకృష్ణయ్య, కొమ్మూరు ప్రసాద్, రాము వ్యవహరించారు.

అమ్మవారి మాల వేలంపాట

స్థానిక శ్రీలక్ష్మీగోదా వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేసిన మూడు నగదు మాలలకు వేలంపాట నిర్వహించారు. రూ.50ల మాల రూ.12 వేలు, రూ.200 మాల రూ.18 వేలు, కిరీటం మాల రూ.15 వేలకు దుర్గారావు, మన్నెం శ్యామ్‌ప్రసాద్, చొప్పా వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. వీరికి దేవస్థానం నిర్వాహక కమిటీ ఉపాధ్యక్షుడు కోనం చినబ్రహ్మయ్య మాలలను అందజేశారు.

రక్తబీజవధ అలంకారంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నవరాత్రుల సందర్భంగా జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయంలో అమ్మవారు మంగళవారం రక్తబీజవధ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి సూక్త పారాయణం, దేవీసప్తశతి, దేవీ భాగవత పారాయణం, పుణ్య హవచనం, కలశపూజ, మహా నవావరణ పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పి.లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ గిరికృష్ణ పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

మనుబోలు : శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మనుబోలు కోదండరామపురంలోని పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు శ్రీనివాసులు అమ్మవారికి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు జరిపించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : రక్తబీజవధ అలంకారంలో కామాక్షితాయి



ఇందుకూరుపేట : అన్నపూర్ణదేవిగా అమ్మవారు



ఇందుకూరుపేట : లలితాదేవిగా చాముండేశ్వరీదేవి



మనుబోలు : అన్నపూర్ణాదేవిగా పోలేరమ్మ



పొదలకూరు : ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు



పొదలకూరు : బాలాత్రిపుర సుందరిగా కన్యకాపరమేశ్వరి

వైభవంగా జెండా ఉత్సవం

మనుబోలు : దసర శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మనుబోలు సీఎం నగర్‌లో జెండా ఉత్సవాన్ని మంగళవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. అర్చకుల మంత్రోచ్చారణల మధ్య ఆంజనేయస్వామి జెండాకు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆంజనేయస్వామి చిత్రపటంతో ఉన్న జెండాను ట్రాక్టర్‌పై ఉంచి గ్రామంలో ఊరేగించారు.

సంక్షేమ సారథి మళ్లీ రావాలి



మాట్లాడుతున్న వెంకటశేషయ్య

వెంకటాచలం : రాష్ట్రంలో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య పిలుపునిచ్చారు. వెంకటాచలం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఏపీకి మళ్లీ జగనే ఎందుకు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత నాలుగున్నరేళ్లుగా ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి చెప్పాలని గృహ సారథులు, పార్టీ శ్రేణులకు సూచించారు. మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ సంక్షేమ పాలనపై ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు కొణిదెల మోహన్‌నాయుడు, ఈపూరు రజనీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

కొడవలూరు : మండలంలోని తలమంచిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.నిర్మల శిబిరానికి వచ్చిన వారికి పోషక విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు హేమ, సుమలత, శాంతి, సౌజన్య, చండీప్రియ పాల్గొన్నారు.

పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం

• ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : పేదల చెంతకు కార్పొరేట్ వైద్యం తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని జమ్మిపాళెంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీని తీసుకొస్తే సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజల ఇంటికే వైద్యాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. చాలామంది ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోందన్నారు. దీనిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ చలపతిరావు, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, పార్టీ నేతలు మీరారెడ్డి, వసంతకుమార్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సర్పంచ్ ప్రమీలమ్మ, జి.వెంకయ్య, మల్లికార్జునరావు, వినయ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడికి కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మనుబోలు : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొట్లపాళెం గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, సైడు డ్రెయిన్లను మంత్రి కాకాణి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో గొట్లపాళెం గ్రామంలో రూ.1.25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను అమలు పరుస్తున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ప్రతి ఏడాది పింఛన్ మొత్తాన్ని పెంచుకుంటూ పోతున్నామన్నారు. వచ్చే జనవరి నుంచి రూ.3 వేల పింఛన్ అందజేస్తామని తెలిపారు. ప్రజల బాగోగుల కోసం ఇంతగా తపిస్తున్న వైఎస్ జగన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు కార్తీక్ రెడ్డి, రవికుమార్, ఎంపీపీ వజ్రమ్మ, వైఎస్సార్‌సీపీ నేతలు నారపరెడ్డి కిరణ్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హరగోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కాకాణి

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు : పోలేరమ్మ, గంగమ్మతల్లి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పోలేరమ్మ తల్లి 11వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్మాణ దాత పూకోటి లక్ష్మీనారాయణ ఆహ్వానం మేరకు మంత్రి మంగళవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవీ నవరాత్రులు ప్రారంభమైన సందర్భంగా ఎంతో ప్రాసస్త్యం కలిగిన పోలేరమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పోలేరమ్మ మాన్యం భూములు అత్యంత విలువైనవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేవస్థానం పునర్నిర్మాణంలో లక్ష్మీనారాయణ పాత్ర ఎంతో ఉందన్నారు. పోలేరమ్మ, గంగమ్మ తల్లుల ఆశీర్వాదం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవార్ల దీవెనలతో పొదలకూరు ప్రజలు సుఖసంతోషాలతో జీవించాల్సిందిగా వేడుకున్నారు. మంత్రి వెంట ఆలయ చైర్మన్ మొలబంటి శేఖర్‌బాబు, పార్టీ నేతలు కోనం చినబ్రహ్మయ్య, వాకాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.



పోలేరమ్మ తల్లికి పూజాసామగ్రిని తీసుకెళ్తున్న మంత్రి కాకాణి

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ఇందుకూరుపేట : నేటితరం యువకులు రాబోయే కాలంలో క్రమశిక్షణతో సుశిక్షితులైన సైనికుల వలె ఉత్తమ పౌరులుగా ఎదగాలని 24వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ కమాండెంట్ సునీల్‌కుమార్ అన్నారు. కొత్తూరు జీవీకే చిన్మయ విద్యాలయంలో మంగళవారం ఎన్‌సీసీ 24వ బెటాలియన్ క్యాంప్ జరిగింది. రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. మోటార్ వెహికల్ తనిఖీ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ రహదారి ప్రయాణంలో అందరూ జాగ్రత్త వహించాలన్నారు. రహదారి నియమాల్ని కచ్చితంగా పాటించాలన్నారు. సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి రఘువర్ధన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ ఎస్ఎం రాజేష్‌కుమార్, చీఫ్ ఆఫీసర్ బాలబ్రహ్మాచారి, ఎన్‌సీసీ ఆఫీసర్లు హరీష్‌రెడ్డి, పెంచల పుల్లయ్య, జావీద్, దీప్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమాండెంట్ సునీల్‌కుమార్

ఆరోగ్య సురక్షతో ఆరోగ్యాంధ్రప్రదేశ్

ముత్తుకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. ముత్తుకూరు-2 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ బూదూరు లక్ష్మితో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరోగ్య సురక్ష పేదలకు వరంగా మారిందన్నారు. వైద్య నిపుణులు చందనప్రియ, చక్రవర్తి, శ్రీనివాసులు, మౌనిక వారి సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రికార్డు స్థాయిలో 410 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పార్టీ నేతలు కె.లక్ష్మణరెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మణరావు, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంచి స్పందన

ముత్తుకూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని డీఎల్ డీఈఓ వసుమతి అన్నారు. ముత్తుకూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య శిబిరంలో రోగులకు నిర్వహిస్తున్న రక్త, బీపీ, షుగర్, కంటి పరీక్షల తీరును ఆమె పరిశీలించారు. రోగులకు అందజేస్తున్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన జనసందోహాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిచోట ఈ వైద్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు.



ముత్తుకూరులో మందుల కిట్ అందజేత

ఇనుకుర్తిలో..

పొదలకూరు : మండలంలోని ఇనుకుర్తి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. పొదలకూరు కో-లొకేటెడ్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కావ్యశ్రీ పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హెల్ప్ డెస్క్ ద్వారా క్యాంపునకు వచ్చిన రోగులను వలంటీర్లు, సిబ్బంది వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్లారు. ఇంటింటి సర్వేలో అందజేసిన టోకెన్ల ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీలో శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో పొదలకూరు సీహెచ్‌సీ వైద్యనిపుణులు, సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్ ఉడతా పెదమల్లు శ్రీనివాసులురెడ్డి, గ్రామపెద్ద పెదమల్లు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొడవలూరు : కంటి అద్దాలను అందజేస్తున్న డాక్టర్లు, వైద్యసిబ్బంది

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

ఇందుకూరుపేట : అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ కె.నాగేంద్రబాబు అన్నారు. మండలంలోని కొరుటూరులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల వద్దకే ఆరోగ్య సేవలను అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వసుంధర, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ షబ్బీర్, పామంజి శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ పామంజి కృష్ణవేణి పాల్గొన్నారు.

విశేష స్పందన

కొడవలూరు : మండలంలోని తలమంచిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన లభించింది. సచివాలయ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు నిఖిల్, కీర్తిక, పీహెచ్‌సీ వైద్యులు ఎం.రామకృష్ణ, జి.బాలచంద్రబాబు, కావ్య కలిసి 530 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేయడంతో పాటు పలువురికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం వృద్ధులకు సర్పంచ్ కరంబాక రామయ్య చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కంటి సమస్యలపై 150 మంది రాగా, ఇతర ఆరోగ్య సమస్యలపై 380 మంది శిబిరానికి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ డేవిడ్, సర్పంచ్ వై.భాస్కర్, వైఎస్సార్‌సీపీ నేతలు కరకంబాక కృష్ణ, ఆత్మకూరు వెంకటసతీష్, బైనా నాగరాజ, పంచాయతీ కార్యదర్శులు తంబి సురేష్, జి.రాధాకృష్ణ, జి.జాలయ్య, డి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.



పొదలకూరు : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్



పొదలకూరు : సురక్ష శిబిరానికి హాజరైన గ్రామస్తులు



ఇందుకూరుపేట : కొరుటూరులో..



ముత్తుకూరు : వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎల్ డీఈఓ వసుమతి